
# మత్తయి సువార్త పై
# బైబిలు పఠనము

ఉచితం - అమ్మకానికి కాదు



"ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి.
ఇవన్నియు మీ కను గ్రహింపబడెను."
మత్తయి 6:33.

All scriptures are taken from the Telugu Bible with permission from the Bible Society of India.

# చేయవలసినది

ఈ దిగువ కాళీలు సరియైనవైతే "ఔను" అను జవాబుతో పూరించుము.

1. "ఆనందము" అనే ఈ పుస్తకాన్ని చదివేటప్పుడు దేవుడు నీతో మాట్లాడుతున్నట్లు భావించగలిగావా ? ....................

2. ప్రభువైన యేసుక్రీస్తుకు సంబంధించిన వాడవై నిత్యజీవం పొందాలనుకుంటున్నావా ? ................

3. నీ పాపాల విషయం విచారించి, వాటిని విడిపెట్టాలని కాంక్షిస్తున్నావా ? ................

4. నీవు విచారిస్తున్నట్లు ప్రార్థనచేసి యేసుతో చెప్పావా ? ......
..............

5. నీ అంతరంగంలో ప్రశాంతత వచ్చేంతవరకు ప్రార్థించావా? ఆయన నీ ప్రార్థన విన్నట్లు గుర్తించావా ? మన పాపాలొప్పుకొంటే ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడు గనుక ఆయన మన పాపాలను క్షమించ గలడని గుర్తిస్తున్నావా ? ................

6. నీ స్వరక్షకునిగా ఇప్పుడాయనను నమ్ముచున్నావా ? .........

7. ఆయనకంగీకారంగా జీవించేందుకు ఆయన సహాయం కోరుతూ ఆయనను ప్రార్థనపూర్వకంగా వెంబడిస్తావా ? ................

8. ఇతరులు కూడ యేసును తమ రక్షకునిగా గుర్తించడానికి నీశక్తి వంచన లేకుండా పాటుపడతావా ? ..............

9. "ఆనందము" అనే పుస్తకం కావాలనే వారనేకులు నీకు తెలుసా ? ................

# 1వ కథ మనరక్షకుడైన యేసుక్రీస్తు జననము



మత్తయి 1:18-25

యేసుక్రీస్తు జననవిధ మెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.

ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడై యుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను.

అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది.

ఆమె యొక కుమారుని కనును తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు.

అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికినమాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము.

యోసేపు నిద్రమేలుకొని ప్రభువు దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారముచేసి, తన భార్యను చేర్చుకొని ఆమె కుమారుని కనువరకు ఆమెను ఎరుగకుండెను, అతడు ఆ కుమారునికి యేసు అను పేరుపెట్టెను.

ఎ. ప్రతి ప్రశ్నకు చివర ఖాళీ వుంచబడింది. దానిలో నీ జవాబు వ్రాయాలి. జవాబు తెలియకపోతే మరల కథ చదివితే సమాధానాలన్నీ అందులోనే దొరుకుతాయి.

1. యేసు తల్లి పేరేమి ?.........

2. యేసు ..................వలన పుట్టెను.

దీనివలన దేవుడు యేసుయొక్క తండ్రి యని తెలియుచున్నది. ఎందుకనగా పరిశుద్ధాత్మడు, దేవుడూ ఒక్కరే. యోహాను 5:7 చదువుము.

3. యోసేపునకు స్వప్నములో ఎవరు కనిపించి "నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది." అని చెప్పిరి ? ...........

4. యేసుకు మరియొక పేరు 'ఇ' తో ప్రారంభిస్తుంది. అదియేమి ?

ఇ...............

5. ఇమ్మానుయేలను మాటకు అర్థమేమి ?..............

బి. ఈ వాక్యమును నేర్చుకొనుము.

మత్తయి 1 : 21 "తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు."

## యేసు మనలనెందుకు మన పాపాలనుండి రక్షించగలడు?



యేసుకు మానవ తండ్రిలేడు. పరిశుద్ధాత్మడే ఆయనకు తండ్రి, అందుచేతనే ఆయన రక్తము దివ్యమైనది. అందుచేతనే మన పాపాలకై సిలువపై ఆయన మరణించగలిగాడు. ఆయన పాప రహితుడు కావున మన పాపాలకొరకు యేసు పరిపూర్ణ త్యాగము చేయగలిగాడు. యేసు పవిత్రుడు, పరిశుద్ధుడు. మన పాపాలనుండి విమోచించడానికి ఆయన ప్రత్యేకించివచ్చాడు. కాబట్టి ఆయన మన రక్షకుడని పిలువగలము. మనలను రక్షించడానికి ఆయన వచ్చాడు.

## — యేసు దేవుడు మానవాకారముతో వచ్చాడు —

# 2వ కథ జ్ఞానులు యేసును దర్శించుట

మత్తయి 2వ అధ్యా



రాజైన హేరోదు దినములయందు యూదయదేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో తూర్పుదేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ నున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితి మనిచెప్పిరి. హేరోదు రాజు ఈ సంగతి విన్నప్పుడు అతడును అతనితో కూడ యెరూషలేము

వారందరును కలవరపడిరి. 4 కాబట్టి రాజు ప్రధానయాజకులను ప్రజలలోనుండు
శాస్త్రులను అందరిని సమకూర్చి క్రీస్తు ఎక్కడ పుట్టునని వారినడిగెను.
5 అందుకు వారు యూదయ బేత్లెహేములోనే; ఏలయనగా

యూదయ దేశపు బేత్లెహేమా
నీవు యూదా ప్రధానులలో
ఎంతమాత్రమును అల్పమైన దానవు కావు;
ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి
నీలోనుండి వచ్చును.

అని ప్రవక్తద్వారా వ్రాయబడియున్నదనిరి. 6 అంతట హేరోదు జ్ఞాను
లను రహస్యముగా పిలిపించి, 7 ఆ నక్షత్రము కనబడిన కాలము వారిచేత
పరిష్కారముగా తెలిసికొని 8 మీరువెళ్లి, ఆ శిశువు విషయమై జాగ్రత్తగా
విచారించి తెలిసికొనగానే, నేనును వచ్చి ఆయనను పూజించునట్లు నాకు
వర్తమానము తెండని చెప్పి వారిని బేత్లెహేమునకు పంపెను. 9 వారు రాజు
మాట విని బయలుదేరి పోవు
చుండగా, ఇదిగో తూర్పుదేశమున
వారు చూచిన నక్షత్రము ఆ శిశువు
ఉండిన చోటికి మీదుగావచ్చి నిలు
చువరకు వారికి ముందుగా నడి
చెను. 10 వారు ఆనక్షత్రమును చూచి
అత్యానందభరితులై యింటిలో



నికి వచ్చి, 11 తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయ
నను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని,
బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. 12 తరువాత హేరోదునొద్దకు

వెళ్లవద్దని స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవారై వారు మరియొక
మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్లిరి. 13 వారు వెళ్లిన తరువాత ఇదిగో
ప్రభువు దూత స్వప్నమందు యోసేపునకు ప్రత్యక్షమై హేరోదు ఆ శిశు
వును సంహరింపవలెనని ఆయనను వెదకబోవుచున్నాడు గనుక నీవులేచి
ఆ శిశువును ఆయన తల్లిని వెంటబెట్టుకొని ఐగుప్తునకు పారిపోయి, నేను
నీతో తెలియజెప్పువరకు అక్కడనే యుండుమని అతనితో చెప్పెను. 14 అప్పు
డతడు లేచి, రాత్రివేళ శిశువును తల్లిని తోడుకొని 15 ఐగుప్తునకు వెళ్లి,
ఐగుప్తులోనుండి నా కుమారుని పిలిచితిని అని ప్రవక్తద్వారా ప్రభువు సెల
విచ్చిన మాట నెరవేర్చబడునట్లు హేరోదు మరణమువరకు అక్కడనుండెను.
16 ఆ జ్ఞానులు తన్ను అపహసించిరని హేరోదు గ్రహించి బహు ఆగ్రహము
తెచ్చుకొని, తాను జ్ఞానులవలన వివరముగా తెలిసికొనిన కాలమును బట్టి,
బేత్లెహేములోను దాని సకల ప్రాంతములలోను, రెండు సంవత్సరములు
మొదలుకొని తక్కువ వయస్సుగల మగపిల్లల నందరిని వధించెను.
17 అందువలన

రామాలో అంగలార్పు వినబడెను
ఏడ్పును మహారోదన ధ్వనియు కలిగెను


రాహేలు తన పిల్లల విషయమై యేడ్చుచు వారు లేనందున ఓదార్పు పొంద
నొల్లక యుండెను అని ప్రవక్తయైన యిర్మీయాద్వారా చెప్పబడిన వాక్యము
నెరవేరెను. హేరోదు చనిపోయిన తరువాత ఇదిగో ప్రభువు దూత
ఐగుప్తులో యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమై నీవు లేచి, శిశువును
తల్లిని తోడుకొని, ఇశ్రాయేలు దేశమునకు వెళ్లుము; శిశువు ప్రాణము
తీయ జూచుచుండిన వారు చనిపోయిరని చెప్పెను, అప్పుడతడులేచి శిశు
వును తల్లిని తోడుకొని ఇశ్రాయేలు దేశమునకు వచ్చెను. అయితే అర్కె

లాయు తన తండ్రియైన హేరోదునకు ప్రతిగా యూదాయదేశము ఏలు చున్నాడని విని, అక్కడికి వెళ్ల వెరచి, స్వప్నమందు దేవునిచేత బోధింప బడినవాడై గలిలయ ప్రాంతములకు వెళ్లి, నజరేతను ఊరికి వచ్చి అక్కడ కాపురముండెను. ఆయన నజరేయుడనబడునని ప్రవక్తలు చెప్పినమాట నెరవేరునట్లు (ఈలాగు జరిగెను.)

## జ్ఞానులు ఆయనను ఆరాధించిరి

మనము రెండవ కథలో జ్ఞానులు యేసును ఆరాధించుట గమనించగలము. జ్ఞానులు మరియను ఆరాధించలేదు, మరియ మానవ మాతృరాలైన తల్లి. యేసు మరణించినప్పుడామెను యోహానుకు అయన అప్పగించెను. యోహాను 19:26, 27 లో

ఇచ్చట ఆమెను తల్లీ యని పిలువక స్త్రీ అని సంబోధించెను. మనము జాగ్రత్తపడి, ప్రభువైన యేసుక్రీస్తును మాత్రమే ఆరాధించవలెను.



విగ్రహములనుగాని, మరే మానవ రూపములనుగాని ఆరాధించరాదు. ఒకటవ కథలో యేసుకు ఇమ్మానుయేలను మరొక పేరున్నట్లు చదివాము. ఇమ్మానుయేలు అంటే దేవుడు మనతో వున్నాడని యర్థము. యేసుకూడ దేవుడే యని దీనివలన గ్రాహ్యమగును. కాబట్టి యేసు పసివానిగా ఈ లోకములోనికి వచ్చి మానవులమధ్య పెరుగుట చాల ఆశ్చర్యకరము. మానవాకారములో ప్రత్యక్షమయిన యేసు దేవుడే. (యోహాను 1:14, కొలస్సీ 2:9, మత్త 12:50) చదువుము.

# 3వ కథ బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చుట

ఆ దినములయందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి పరలోక రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను,

ప్రభువు మార్గము సిద్ధపరచుడి
ఆయన త్రోవలు సరాళము చేయుడని
అరణ్యములో కేకవేయు నొకని శబ్దము

అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే. ఈ యోహాను ఒంటె రోమముల వస్త్రములు మొలచుట్టు తోలు దట్టియు ధరించుకొను వాడు, మిడతలును అడవి తేనెయు అతనికి ఆహారము.



మత్త 3:1-6, 13-17

ఆ సమయమున యెరూషలేము వారును యూదయ వారందరును యొర్దాను నదీ ప్రాంతముల వారందరును, అతని యొద్దకు వచ్చి, తమ పాపములు ఒప్పుకొనుచు యొర్దాను నదిలో ఆతనిచేత బాప్తిస్మము పొందుచుండిరి.

ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గరనున్న అతని యొద్దకు వచ్చెను.

[14]అందుకు యోహాను నేను నీచేత బాప్తిస్మము పొందవలసిన వాడనై
యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింప
జూచెను గాని [15]యేసు ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెర
వేర్చుట మనకు తగియున్నదని అతనికి యుత్తరమిచ్చెను గనుక అతడాలాగు
కానిచ్చెను. [16]యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు
వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురమువలె దిగి
తన మీదికి వచ్చుట చూచెను. [17]మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమా
రుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము
నుండి వచ్చెను.

సరి అయిన మాటలతో ఖాళీలను పూరించుము. జవాబులన్నీ మూడవ కథలో కలవు.


1. బాప్తిస్మమిచ్చు యోహాను ఈ వర్తమానమును బోధించెను.
   ....................గను మారుమనస్సు పొందుడి.
2. యోహాను ............ ....................భుజించెను.
3. యోహానువద్ద కెవరు బాప్తిస్మముకొఱకు వచ్చిరి?....................
4. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే పరిశుద్ధాత్మ....................
   ఆకారముతో వచ్చెను.

## మారు మనస్సనగా నేమి?

మారుమనస్సనగా మనము చేసినదానికి, లేదా చేయనిదానికి విచారించి, దానిని మరల సరిగా చేయుటకు, ముందుకంటె బాగా చేయుటకు హృదయంలో వాంఛించుట. మారుమనస్సనగా చెడును విసర్జించి మంచిని చేయుట. మనం చేసే చెడుపనులే పాపాలు. నిజానికి దేవుని సంతోషపెట్టని దేదైనను పాపమే. నిజమయిన మారుమనస్సు మన హృదయాలలో మార్పును తెచ్చును. ఒక బాలిక ఒకసారిలా చెప్పింది. "మారుమనస్స



నగా విడిచిపెట్టినంతగా విచారించుట" మనము యేసుని ప్రార్థించినట్లయితే విడిచిపెట్టుట కాయన శక్తి నివ్వగలడు. ఒక పాపహృదయమును పరిశుద్ధ హృదయముగా ఆయన మార్చగలడు. మన పాపాలనాయన తీసివేసి ఆయన ఆత్మను మనలో వుంచును. ప్రభువైన యేసును మీ హృదయాలలోనికి రమ్మని ఎన్నడైనా అడిగారా?




ఈచిన్నబాలిక యేసుకు ప్రార్థన చేస్తుంది. తన పాపాలకొరకు ఎంత బాధపడుతుందో! ఒప్పుకొంటూ యేసుకు చెప్పుకుంటుంది. ఆ బాలిక చేసిన చెడుపనులన్నిటి విషయంలో విచారిస్తుంది. యేసు తన ప్రార్థన విని క్షమిస్తాడు. మంచి పనులు మాత్రమే చేసేందుకాయన సహాయంచేస్తాడు. ఆ అమ్మాయి కాయన శుద్ధమయిన, పరిశుభ్రమయిన హృదయాన్ని అనుగ్రహిస్తాడు. అనుదినం యేసును ప్రార్థించుటద్వారా ఆయనకు ఆనందం కలిగించే పనులు చేయడానికే శక్తి కలిగేలా చేస్తాడు.

## అసాధారణ సాక్ష్యము

యేసుక్రీస్తు బాప్తిస్మము పొందే సమయంలో త్రిత్వము ప్రత్యక్షమయింది. 1. తండ్రియైన దేవుడు "ఈయనే నా ప్రియకుమారుడు ఈయనయందు నేనానందించుచున్నానని" ఆకాశమునుండి పలికెను. 2. కుమారుడైన దేవుడు యోహానుద్వారా బాప్తిస్మము పొందెను. ఆయన లౌకిక నామము యేసు - ఎందుకనగా ఆయన మన పాపాలనుండి రక్షించాలని వచ్చెను. 3. పరిశుద్ధాత్మడైన దేవుడు పావురాకారముతో యేసుపై వ్రాలెను. ఈ మూడు విధానములలో మనకు ప్రత్యక్షమయిన దేవుని ప్రేమ ఎంత అద్భుతమయినది!

# 4వ కథ-దుష్టుడు యేసుని శోధించుట

అప్పుడు యేసు అపవాది చేత శోధింపబడుటకు ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను. [2]నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా, [3]ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి — నీవు దేవుని కుమారుడవైతే ఈరాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను. అందుకాయన-మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలనను



మత్తయి 4:1-11

జీవించును అని వ్రాయబడియున్నదనెను. [5]అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసికొనిపోయి, దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి [6]నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము, ఆయన నిన్నుగూర్చి తన దూతల కాజ్ఞాపించును. నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు [7]అని వ్రాయబడి యున్న దని ఆయనతో చెప్పెను.

అందుకు యేసు ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని మరియొక చోట వ్రాయబడియున్నదని వానితో చెప్పెను. [8]మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి, ఈ లోకరాజ్యము లన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిలపడి నాకు నమ స్కారము చేసినయెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా యేసు వానితో — సాతానా, పొమ్ము.

— ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి
ఆయనను మాత్రము సేవింపవలెను

అని వ్రాయబడియున్నదనెను, అంతట అపవాది ఆయనను విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి,

ఈ వాక్యము నేర్చుకో.

"నీ ప్రభువైన దేవునినే ఆరాధించి, ఆయననే సేవించవలెను" మత్త 4:10

## యేసు దుష్టునికి విధేయుడుకాడు

యేసు తనకు విధేయుడు కావలెనని దుష్టుడు ప్రయత్నించెను. సాతాను స్వరము యేసుకు తెలుసు. (దుష్టునికి మరొక పేరు సాతాను) యేసు తన

శక్తిని తప్పుగా వుపయోగించునట్లు దుష్టుడు ప్రయత్నించెను. దీనినే శోధన అని పిలుతురు, చెడును చేయుటకు దుష్టుడు శోధించెను. అయితే యేసు దుష్టునికి లొంగలేదు. ఈ విధముగా దుష్టుని యెదిరించి పాపము చేయకుండెను. మూడు శోధన లాయనకు వచ్చెను. కాని యేసు వానిలో దేనికిని లొంగిపోలేదు. దుష్టునికి సాగిలపడవలసిందని యేసును శోధించింది. మనమెన్నడు దుష్టుని ఆరాధించరాదు. అది బాల పొరపాటు. సాతాను మాటలు వినుటద్వారా యేసు ఈ లోకంలో బాల ధనికుడై యుండేవాడు. కాని సాతానుకు విధేయుడవుటద్వారా ఆయన ధనికుడు కాగోరలేదు. కాబట్టి మనం కూడ జాగ్రత్త పడాలి. మనం యేసుక్రీస్తును విసర్జించి, చెడును జరిగించుటద్వారా, దొంగతనము, మోసము ధనికులగుటకు ప్రయత్నించరాదు. మనం బీదవారమైనను, యేసుక్రీస్తును మన మన్నిటికన్నా ముందుంచుకొని ఆయన చిత్తమును నెరవేర్చవలెను. మనము నిత్యజీవమును పొంది ఆయనతో నిత్యనివాసము చేయునట్లు మనందరికొఱకాయన పేదవాడైనాడు. (2 కొరింథి 8:9)

మన శక్తిని చెడుగా వుపయోగింపకూడదు కూడాను. మనం ఎల్లప్పుడు, సృష్టిధర్మాలను పాటించడానికి ప్రయత్నించి మన దేహాలను భద్రపఱచుకోవాలి. గుడిశిఖరమునుండి క్రిందికి దూకుటకు సమ్మతించకపోవుటద్వారా మనకీ పాఠమును బోధించెను. మన దేహాలకు హాని కలిగించుటగాని బాధించుటగాని ఒక వుద్దేశ్యముతో చేయరాదు.

## యేసు వుపయోగించిన రహస్యము

దుష్టుడు శోధించినపుడెల్లా యేసు దేవుని వాక్యము నుపయోగించెను. నీవు, నేను చేయవలసిందిదే, చదువుకోడానికి బైబిలు మనకు దేవుడిచ్చాడు. బైబిలంటే దేవుని వాక్యము, బైబిలు పఠనము మనలను శక్తిమంతులుగా

చేయును. దుష్టుని ఎదిరించుట కెన్నో బైబిలు వాక్యములు నేర్చుకొన వలెను, శోధనలు రావడం పాపంకాదు. శోధనకు లొంగడం పాపం. హెబ్రి 4:15 లో "యేసు మనవలెనే అన్ని విషయాలలో శోధించబడెను కాని పాపము చేయలేదని" వ్రాయబడినది. యేసు దుష్టుని ఏ శోధనకు విధేయుడు కాలేదు.

### ఇది గుర్తుంచుకో

చెడును చేయుటకు పేరేపించు యే స్వరమైనా, అది రసాతాను స్వరము. అది దేవుని స్వరముగాదు. సైతానుకు లొంగకుండా శక్తి పొందుటకు యేసును వెంటనే ప్రార్థించు. నిన్ను శోధించలేనని సైతాను గుర్తించినపుడు యేసును విడిచిపోయిన రీతిగానే నిన్నుకూడ వదిలి వెళ్లిపోతాడు.

# 5వ కథ-యేసు శిష్యుల నేర్పరుచుకొనుట



మత్త 4:17-22

అప్పటినుండి యేసు - పరలోక రాజ్యము సమీపించి యున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను.

యేసు గలిలయ సముద్ర తీరమున నడుచుచుండగా, పేతురనబడిన సీయోను అతని సహోదరుడైన అంద్రెయ అను ఇద్దరు సహోదరులు సముద్రములో వల వేయుట చూచెను; వారు జాలరులు. ఆయన - నావెంబడి రండి. నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతునని

వారితో చెప్పెను; వెంటనే వారు తమ వలలు విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి. ఆయన అక్కడనుండి వెళ్లి జెబెదయి కుమారుడైన యాకోబు, అతని సహోదరుడైన యోహాను అను మరి యిద్దరు సహోదరులు తమ తండ్రియైన జెబెదయియొద్ద దోనెలో తమ వలలు బాగుచేసికొను చుండగా చూచి వారిని పిలిచెను. వెంటనే వారు తమ దోనెను తమ తండ్రిని విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి.

ఈ వాక్యము నేర్చుకో. ఈ సోదరులకు యేసు చెప్పిన మాటలు. "నన్ను వెంబడించుడి, మిమ్ములను మనుష్యులను పట్టు జాలరులను చేయుదును."

## యేసును వెంబడించుటకు గొప్ప పిలుపు

ఆయనను వెంబడించుమని ప్రభువైన యేసు పిలుపును వినుటకు ఈ జాలరులు చాల సంతోషించి యుందురు. ఆనందముతో వెంటనే విధేయులైరి. వీరి వలలతో చేపలు పట్టుటకు మారు యేసుకు మనుష్యులను పట్టబోవుచున్నారు. యేసుకు ఎందరో శిష్యులు కావలెను. మనలనందరిని వెంబడించుమని కోరుచున్నాడు. నీవు యేసును వెంబడించుచున్నావా? లేక పోయినచో ఎందుకు వెంబడించకూడదు? ఎన్నడైనా దీని గూర్చి ఆలోచించితివా? మనకు వచ్చిన పిలుపులలో గొప్ప పిలుపు - యేసుక్రీస్తును వెంబడించుటకు వచ్చిన పిలుపు. ఆయనను వెంబడించుట యనగా నిత్య జీవమని భావము. యోహా 14:6 "నేనేమార్గమును, సత్యమును జీవమునై యున్నాను. నాద్వారా తప్ప తండ్రియొద్దకు యెవడును రాలేడు."

## 6వ కథ-క్రీస్తు బోధించినదేమి?

ఆయన ఆ జన సమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా

ఆయన శిష్యులాయన యొద్దకు వచ్చిరి. అప్పుడాయన నోరు తెరచి ఈలాగు బోధింపసాగెను.



మత్త 5:1-12

ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.

సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.

కనికరముగలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు.

హృదయ శుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

సమాధానపరచువారు ధన్యులు, వారు దేవుని కుమారు లనబడుదురు.

నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.

సంతోషించి ఆనందించుడి. పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.

## కనికరము గలవారు ధన్యులు

ఒకనాడు ఒక వ్యక్తి ప్రమాదకర దేశంలో ప్రయాణం చేస్తున్నాడు. అంతలో ఒక కుక్క దెబ్బతిన్న కాలితో కనిపించింది. సమయం తీసికొని ఆ కుక్క కాలిని పరీక్షించి కాలితో ముల్లువున్నట్లు గ్రహించాడు. ఆ ముల్లును జాగ్రత్తగా తీసివేసి పాదాన్ని కడిగి తన జేబురుమాలుతో కట్టుకట్టాడు. తరువాత కుక్క తనదారిని పోయింది.

తరువాత కొంతకాలానికి, ఈ వ్యక్తి కొందరు ఇండియనులకు పట్టుబడ్డాడు. బందీగావుండి చంపబడబోతున్నాడు. అంతలో వున్నట్లుండి ఆ ఇండియనుల పెద్దయొక్క కుక్క ఈ వ్యక్తివద్దకు పరుగెత్తి వచ్చి అతని నాకుతూ, ప్రేమతో కూడిన చేష్టలు చేయసాగింది. ఈ కుక్క ఆ వ్యక్తిచే రక్షింపబడి వుంటుందని ఆ పెద్ద గ్రహించాడు. ఆ వ్యక్తి కుక్కపై చూపిన దయకు కృతజ్ఞతగా ఆ వ్యక్తిని విడిచిపెట్టెను.

"కనికరముగలవారు ధన్యులు - వారు కనికరము పొందుదురు."

మత్తై 5:7

## ధ న్య త లు

ఆరవ కథలో ఆరు పర్యాయములు "ధన్యులు" అని వున్నది.

వీనినే మనం "ధన్యతలు" అని పిలుస్తున్నాము. దేవుడు మనకు పది యాజ్ఞలు యిచ్చినప్పటికి యేసు మనకు తొమ్మిది ధన్యతలను గ్రహించాడు. ఏమైనప్పటికి ప్రకటన 22:14 లో "ధన్యులు" అని వున్నది. జీవవృక్షమునకు హక్కుగలవారై గుమ్మములు గుండా పట్టణములోనికి ప్రవేశించునట్లు ఆయన కట్టడలనుసరించువారు ధన్యులు.

# 7వ కథ-ప్రార్థించుట యెట్లో యేసు మనకు నేర్పించుట

5. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలల లోను నిలిచి ప్రార్థన చేయుట వారి కిష్టము; వారు తమ ఫలము పొంది యున్నారని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను.



మత్తై 6:5-15

6. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి, రహస్యమందున్న నీతండ్రికి ప్రార్థన చేయుము. అప్పుడు రహస్యమందు చూచు నీతండ్రి నీకు ప్రతిఫల మిచ్చును.

7. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు; మీరు వారివలె ఉండకుడి.

8. మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును;

9. కాబట్టి మీరీలాగు ప్రార్థనచేయుడి.

10. పరలోకమందున్న మా తండ్రీ. నీ నామము పరిశుద్ధపరచబడు గాక. నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక.

11. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.

12. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.

13. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండిమమ్మును తప్పించుము.

14. మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.

15. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.

ఎ. దిగువ యేసు మనకు నేర్పిన ప్రార్థన కలదు. అందులో కొన్ని మాటలు విడిచిపెట్టబడినవి. ఏడవ కథ చదివి విడువబడిన మాటలు పూరింపుము.

............... మందున్న మా తండ్రి నీనామము పరిశుద్ధపర్చబడునుగాక, నీ చిత్తము ............... నెరవేరునట్లు, ............ నెరవేరునుగాక. మా ..............క్షమించిన ప్రకారము మా ఋణములను క్షమించుము, మమ్మును శోధనలోకి తేక............తప్పించుము. ............ రాజ్యము ......  ............ మీవై యున్నవి.

బి. ఈ ప్రార్థన నేర్చుకో. ఇది మనకు మాదిరి ప్రార్థన. నిజమైన ప్రార్థనకు తోడ్పడుతుంది కూడ. ఈ ప్రార్థనద్వారా మనమెన్నో నేర్చుకోగలము.

1. మన తండ్రి పరలోకంలో నివసిస్తాడు. ఆయనే మన తండ్రి ఆయన మనలను చేసాడు. మనలను ప్రేమిస్తున్నాడు.

2. ఆయన నామాన్ని మనం చులకనచేయరాదు. ఆయన నామం పరిశుద్ధంగా వుంచబడాలి. నీ నామము పరిశుద్ధ పర్చబడుగాక.

3. దేవుని చిత్తాన్ని పరలోకంలో అందరూ నెరవేర్చుతూ వుంటారు. అలానే భూలోకంలో కూడ జరగాలని ప్రార్థించాలి మనం. అందరూ ఆయన చిత్తాన్ని నెరవేర్చగలిగితే ఈ భూమి ఎంత ప్రత్యేకంగా వుంటుందో గదా!

4. మన కోరికలన్నీ ఆయనకు తెలుపుకోవచ్చు చివరికి, ఆహారం గూర్చి కూడ మన అసలయిన ఆవసరాలన్నీ ఆయన తీర్చగలడు. మన జీవిత సమస్యలన్నీ ఆయన పరిష్కరించగలడు.

5. పొరుగువారిని మనం ఎలా క్షమిస్తాము? మనం పొరుగువారిని ఏ రీతిగా క్షమిస్తామో యేసు మన అపరాధాలు అలానే క్షమిస్తాడో మన హృదయాల్లో గనుక కోపం, కక్ష, ద్వేషం, మొదలయినవని వుంచుకుంటే, మనం క్షమించబడలేము. మనం మన యెడల అపరాధం చేసేవారిని క్షమించగలిగితే మన అపరాధాలు దేవుడు క్షమిస్తాడు.

6. దుష్టునినుండి, శోధననుండి తప్పించడానికి దేవుడు సర్వశక్తి మంతుడు.

7. మనం అడిగే ప్రతిదీ చేయగలడు. ఎందుకంటె ఆయనే రాజ్యము, శక్తి, మహిమ గనుక.

# 8వ కథ-దేవుని అనుదిన రక్షణ



మత్త 6:25-34

25. అందువలన నేను మీతో చెప్పునదేమనగా — ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారముకంటె ప్రాణమును, వస్త్రముకంటె దేహమును గొప్పవికావా?

26. ఆకాశపక్షులను చూడుడి. అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటికంటె బహు శ్రేష్ఠులుకారా?

27. మీలో నెవడు చింతించుటవలన తనయెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?

28. వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అడవి పువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు

29. అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదాని వలెనైనను అలంకరింపబడలేదు.

30. నేడుండి రేపు పొయిలో వేయబడు అడవిగడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్పవిశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింప చేయును కదా.

31. కాబట్టి – ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించు

కొందుమో అని చింతింపకుడి, అన్యజనులు వీటన్నిటి విషయము విచారింతురు.

**32.** ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును

**33.** కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి: అప్పుడవన్నియు మీ కనుగ్రహింపబడును.

**34.** రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును; ఏనాటి కీడు ఆ నాటికి చాలును.

ఈ వాక్యం నేర్చుకో:—

"ఆయన రాజ్యమును నీతిని యొదట వెదకుడి, ఇవన్నియు మీ కనుగ్రహింపబడెను."
మత్తయి **6:33**

# 9వ కథ-మనయెడల దేవుని అనుగ్రహం



మత్త 7:7-12

7. అడుగుడి మీ కియ్యబడును. వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును.

8. అడుగు ప్రతివాడును పొందును, వెదకు వానికి దొరకును, తట్టు వానికి తీయబడును.

9. మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పాము నిచ్చునా?

10. మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్య నెరిగియుండగా

**11.** పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంత కంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును.

**12.** కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది.

## పై లేఖనములలోని పాఠాలు

**1.** దేవుడు ప్రార్థనలు వింటాడు. మనం ప్రార్థించవలసింది పరలోకపు తండ్రికి.

**2.** మనయెడల తండ్రిప్రేమ మన భూలోక తలిదండ్రుల ప్రేమ కంటే గొప్పది. కాబట్టి ఆయన మనకు మంచివి యిస్తాడు. మంచివి చేస్తాడు.

**3.** దేవుని నమ్మకంగా వెదకేవానికి బహుమానం లభిస్తుంది.

**4.** బైబిలు బోధంతా మనకీ ఒక్క సత్యాన్ని బయలుపర్చుతుంది. "ఇతరులు మనకు ఏంచేయాలని కోరుకుంటామో, అదే మనం ఇతరులకు చేయాలి. ఇతరులంటే, జీవించివున్న ప్రతి ఒక్కరు అంతేగాని నీజాతికి, నీ వంశానికి చెందినవారు మాత్రమేననికాదు.


ఈ మూలవాక్యాన్ని నేర్చుకో. దీనినే బంగారు సూత్రమని కూడ అంటారు.

"మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి." —మత్తయి 7:12

## నిన్ను నీవే అడుగుకోదగిన ఒక మంచిప్రశ్న

నీ జీవితంలో ఈ మేలిసూత్రాన్ని పాటించడ మెలాగో నిశ్చయంగా తెలియనప్పుడు లేదా, నీ పొరుగువారిని, మిత్రుని, శత్రువును, సరిగా చూడలేకపోయినప్పుడు, ఈప్రశ్న వేసికో. "నేనే అతని స్థానంలోవుంటే, నా కతడేంచేయాలని నేను కోరుకుంటాను?" ఈ ప్రశ్నకు నీ హృదయంలో సరైన జవాబు లభించితే నీవలాచేయి. అప్పుడు నీవా బంగారు సూత్రాన్ని పాటించినట్లు.

## 10వ కథ-ఇళ్లుకట్టే యిద్దరు వ్యక్తులు



మత్త 7:24-29

24. కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలి యుండును.

25. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు.

26. మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును.

27. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలివిసిరి ఆయింటిమీద కొట్టెను. అప్పుడది కూలబడెను; దాని పాటు గొప్పదని చెప్పెను.

28. యేసు ఈ మాటలు చెప్పి ముగించినపుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి.

29. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలెకాక అధికారము గల వానివలె వారికి బోధించును.

10వ కథలోని సరియైన మాటలతో క్రింది ఖాళీలు పూరించు.

1. యేసు మాటలు విని ఆ ప్రకారం చేసేవాడు. బండపై తన యింటిని కట్టుకున్న ...................... వంటివాడు.

2. యేసు మాటలు విని ఆ ప్రకారం చేయనివాడు. తన యింటిని యిసుకపై కట్టిన ........................... వంటివాడు.

## బుద్ధిమంతుడు

నీవు నేను బుద్ధిమంతులమైతే, యేసు చెప్పిన మాటలు విని వాటి ప్రకారంగా చేస్తాము. యేసు చెప్పేమాటలు మనకు బైబిలులో వుంటాయి. ఆయన చెప్పినమాటలు చాల మనమిప్పుడు చదివే మత్తయి గ్రంథంలో చూస్తాము. మన జీవితాలను యేసు చెప్పిన మాటలపై కట్టుకుని, ఆ ప్రకారంగా అనుసరిస్తే, మన జీవితాలలో సంభవించే తుఫానులలో సురక్షితంగా వుంటాము. తుఫానులంటే, విషమపరీక్షలు, శ్రమలు, బాధలు, లేదా మనకు సంభవించే విషాద సంఘటనలు. యేసుక్రీస్తు బండవంటివాడు. ఆయన స్థిరమైనవాడు, కదల్చబడడు. మనమాయనమీద కట్టబడితే ఆయన మన

లను గట్టిగా పట్టుకొనివుంటాడు. మనమెంతమాత్రం కదల్చబడము. బుద్ధిమంతునిలా నీ వుండాలనివుందా ? అయితే యిప్పుడే యేసును నీ హృదయంలోనికి రానివ్వు! ఆయనను ప్రార్థించి నీ హృదయంలోనికి ఆయనను ఆహ్వానించు. నీ హృదయద్వారాన్ని తెఱచియుంచు. అప్పుడు ఆయన ప్రవేశిస్తాడు.



## ప్రార్థన

ప్రభువా! నా ప్రతి పాపాన్ని క్షమించు
నా అంతరంగాన్ని శుద్ధీకరించు
నా మాటను, చేతను నడిపించు
అనుదినం నాలో జీవించు.

ప్రకటన 3:20. "యేసు నేను ద్వారమువద్ద నిలుచుండి తడుతున్నాను. నా స్వరం ఎవడైనా విని తలుపు తీస్తే నేను వచ్చి ఆతనితో నేను నాతో అతడు భోంచేస్తాము" అంటున్నాడు."

## బుద్ధిహీనుడు


కొందరు దేవుని వాక్యానికి వేధేయులుగా వుండరు. వారు కేవలం విని మరిచిపోతారు. వారు బుద్ధిహీనుడిని పోలివుంటారు. జీవితాలలో కష్టాలు ఎదురైనపుడు వాటిని తట్టుకోలేక, యిసుకపై కట్టబడిన యింటిలా కూలిపోతారు. చాల దురదృష్టం. వారు యేసును హృదయంలోనికి రానివ్వక యేసు మాటలు వినక చెడినవారు.

## ఈ వాక్యం నేర్చుకో

"దేవుని వాక్యం విను వారుగాక మీరు చేయువారై యుండాలి."

యాకోబు 1:22

# 11వ కథ-యేసుకు గాలి, సముద్రము లోబడెను



మత్తయి 8:23-27

23. ఆయన దోనె యెక్కినప్పుడు ఆయన శిష్యులు ఆయన వెంట వెళ్లిరి.

24. అంతట సముద్రము మీద తుఫాను లేచినందున ఆదోనె యలలచేత కప్పబడెను. అప్పుడాయన నిద్రించుచుండగా

25. వారు ఆయన యొద్దకు వచ్చి ప్రభువా, నశించిపోవుచున్నాము, మమ్మును రక్షించుమని చెప్పి ఆయనను లేపిరి.

26. అందుకాయన - అల్పవిశ్వాసులారా, యెందుకు భయపడుచున్నారని వారితో చెప్పి లేచి గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.

27. ఆ మనుష్యులు ఆశ్చర్యపడి - ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి.

## సముద్రంలో తుఫాను

యేసు, ఆయన శిష్యులు ఒక పెద్ద ఓడలో బయలుదేరారు. యేసు

బదలికతో నిద్రిస్తున్నాడు. ఆయన నిద్రిస్తూవుంటే యింతలో తుఫాను వచ్చి పెద్దపెద్ద అలలు దానిని ముంచేస్తూ వున్నాయి. శిష్యులు భయంతో యేసును నిద్రలేపారు. ఆయన వారితో వుండగానే శిష్యులు భయపడుతున్నారని గ్రహించి ఆశ్చర్యపడివుంటాడు. వారి అల్పవిశ్వాసాన్ని గమనించి. ఆయన లేచి, గాలిని, అలలను గద్దించాడు. అవి నిమ్మళించాయి. అప్పుడు శిష్యులు గ్రహించాడు. ఈయన ప్రత్యేకమైన వ్యక్తి, ఇట్టి వ్యక్తిని వారు చూచి ఎరుగరు. గాలి. కెరటాలు కూడ ఆయనకు విధేయత చూపాయి.

## గుర్తుంచుకో దగినది

కొన్ని సంవత్సరాల్కితం. ఒక తల్లి తన యిద్దరు కుమార్తెలు ఓడలో ప్రయాణంచేస్తున్నారు. ఓడకు ప్రమాదం సంభవించి మునిగి పోసాగింది. ఓడలోవున్న వారంత భయపడుతున్నారు గాని, ఈ స్త్రీ, తన యిద్దరు బిడ్డలు యేసును ప్రేమించారు కాబట్టి ఆయనను నమ్ముకున్నారు. అయితే పెద్దకుమార్తె ఏమన్నదో తెలుసా? "అమ్మా! సముద్రాన్ని ఆయనే చేసాడు కాబట్టి అది ఆయనది, కాబట్టి మనం మునిగిపోడానికి భయపడ కూడదు. ఆయన కౌపుదలకు దూరంకాము." అలా ప్రకాశించే ముఖాలతో ఆ అగాధసముద్రంలో చావును ఎదుర్కొన్నారు. నా స్నేహితుడా ఇది గుర్తుంచుకో! యేసు మనతోవుంటే ఏ ప్రమాదం నిజంగా మనలను సమీపించలేదు.

# 12వ కథ-యేసును గూర్చి యితరులకుచెప్పాలి

**28.** మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయ గలవానికి మిక్కిలి భయపడుడి.



మత్త 10:28-33

29. రెండు పిచ్చుకలు కాసుకు అమ్మబడును గదా; అయినను మీ తండ్రి సెలవు లేక వాటిలో ఒకటైనను నేలను పడదు.

30. మీ తలవెండ్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి. గనుక మీరు భయపడకుడి;

31. మీరనేకమైన పిచ్చుకలకంటె శ్రేష్ఠులు.

32. మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును.

33. మనుష్యులయెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగనందును.

## క్రీస్తును ఒప్పుకోవడం అవసరం

మనుష్యుల యెదుట యేసును మనం ఒప్పుకుంటే. దేవుని యెదుట మనలను ఒప్పుకుంటానని యేసు వాగ్దానం చేసాడు. ఆయనను ఒప్పుకోవడమంటే, మన క్రియలద్వార. మాటలద్వారా ఆయనకొఱకునిలవడం. యేసును గూర్చి, మన పాపాలనుండి రక్షించగల ఆయన శక్తిని గూర్చి యితరులకు తెలుపుతున్నావా? మనుష్యుల ఎదుట ఆయనను ఒప్పుకోవాలంటే మనం చేయాల్సినవి.

మనం సిగ్గుపడి, ఆయన గూర్చి చెప్పడానికి భయపడితే మనుష్యుల యెదుట ఆయనను ఒప్పుకోవడంలేదన్నమాట. ఇది చాల తీవ్రమైన విషయము యేసు హృదయాన్ని బాధించిన వారం అవుతాము. మనలను క్షమించమని ఆయనను వేడుకొని, ఆయనను సంతోషపెట్టే విధంగా నడుచుకోడానికి

ఆయన సహాయాన్ని అర్థించాలి. అప్పుడు ఆయన మనలను గూర్చి దేవుని యెదుట ఎరుగనని చెప్పడం అంటే యేమిటో మనకు తెలియదు.

## మనుష్యులకు భయపడ నవసరంలేదు

కొందరు మనుష్యులు చాల దుర్మార్గులు. వారు చాల భయంకరమైన పనులు చేస్తారు. కొన్నిసార్లు మనుష్యులను చంపుతారు. కాని వారి చంపేది దేహాలను మాత్రమే. ఆత్మలను మాత్రము చంపలేరు. ఆత్మ అనేది మనలో చావు లేనిది. మన దేహం నశించినపుడు ఆత్మయచేసిన దేవుని యొద్దకు తిరిగిపోతుంది. "మనుష్య లొక్కసారే మృతిపొందవలెనని నియమింప బడెను. ఆతరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). మనం చేసిన పను లకు మనం దేవునికి లెక్క ఒప్పగించాలి. "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" అని రోమా 14:12 లో వ్రాయబడింది.

మనం భయపడవలసింది దేవునికే. "దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి యంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును." అని ప్రసంగి 12:13, 14 లో వున్నది.

మనుష్యులు మనకు చేవే దాని గూర్చి భయపడకూడదని దేవుడు మనకు చెప్పాడు. మనకు వ్యతిరేకంగా దుర్మార్గంగా మాట్లాడవచ్చు. మన లను బాధించవచ్చు. మనలను చంపనూవచ్చు. అయినా మనం ఆయనను నమ్ముకోవాలని దేవుడు చెపుతున్నాడు. దేవునికి సమస్తం తెలుసు. మన తలవెంట్రుక లెన్నో కూడ ఆయనకు తెలుసు. ఒక పిచ్చుకగాని పిట్టగాని మరణించడం తెలుసు. అనేకమైన పిచ్చుకలకంటే మనం శ్రేష్ఠులము.

ఆయన మనలనెన్నడూ మరువడు. హెబ్రీ 13:5_6 లో "నిన్ను విడువను, ఎడబాయను" అని దేవుడంటున్నాడు.

# 13వ కథ-విత్తువాని యుపమానం

ఆ దినమందు యేసు ఇంటనుండి వెళ్ళి సముద్రతీరమున కూర్చుండెను. బహు జనసమూహములు తన యొద్దకు కూడి వచ్చినందున ఆయన దోనెయెక్కి కూర్చుండెను. ఆజనులందరు దరిని నిలిచియుండగా ఆయన వారిని చూచి చాల సంగతులను ఉపమానరీతిగా చెప్పెను. ఎట్లనగా ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలువెళ్ళెను. వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ ప్రక్కను పడెను. పక్షులువచ్చి వాటిని మ్రింగివేసెను. కొన్ని చాల మన్నులేని రాతినేలను పడెను. అక్కడ మన్ను లోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెను గాని సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడి వేరులేనందున ఎండిపోయెను. కొన్ని ముండ్ల పొదలలో పడెను; ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను. కొన్ని మంచి నేలనుపడి, ఒకటి నూరంతలుగాను, ఒకటి అరువదంతలుగాను. ఒకటి ముప్పదంతలుగాను ఫలించెను. చెవులు గలవాడు వినును గాక అనిచెప్పెను.



మత్త 13:1-9. 18_23

విత్తువాని గూర్చిన వుపమాన భావము వినుడి. ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని ఎత్తికొనిపోవును; త్రోవప్రక్కను విత్త

బడినవాడు వీడే. రాతినేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరులేనందున అతడు కొంతకాలము నిలుచునుగాని. వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతరపడును. ముండ్ల పొదలలో విత్తబడిన వాడు వాక్యము వినువాడేగాని ఐహిక విచారమును ధన మోసమును ఆ వాక్యమును అణచివేయును, గనుక వాడు నిష్ఫలుడవును. మంచినేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు. అట్టివాడు సఫలుడై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను.

### ఉపమానమంటె ఏమిటి ?

ఉపమానమంటే, మతసత్యాలనుగాని, ఆధ్యాత్మిక విషయాలను గాని విశదం చేసే ఒక చిన్న కథ.

### ప్రశ్న :- నీ వెలాంటి శ్రోతవు?

మంచి నేలను పడిన విత్తనంలా నీవు లేకపోతే వ్రభువైన యేసు యొద్దకు వెళ్లు, ప్రార్థించు, ఆయనను నీహృదయంలోనికి రానివ్వు. ఆయన నిన్ను ఫలింపచేస్తాడు.

## 14వ కథ-సిలువ; కిరీటము

అప్పుడు యేసు తన శిష్యులను చూచి ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువ నెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును.

ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతని కేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?

మనుష్య కుమారుడు తన తండ్రి మహిమ గలవాడై తన దూతలతో కూడా రాబోవుచున్నాడు. అప్పుడాయన ఎవని క్రియల చొప్పున వానికి ఫలమిచ్చును.



మత్త 16:24-29

ఇక్కడ నిలిచియున్నవారిలో కొందరు, మనుష్య కుమారుడు తన రాజ్యములో వచ్చుట చూచువరకు మరణము చూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను.

## ప్రతి ఒక్కనికో సిలువ

మనం యేసును వెంబడించాలంటే, మనలను మనం వుపేక్షించుకొని ఆయన మనకొఱకు వుంచిన సిలువను తీసికొని వెంబడించాలి. మనకొరకు మోసే ఒక సిలువ ఆయనకున్నది. పరలోకంలో సమస్త మహిమను విడిచి పెట్టి చావునుండి, నరకంనుండి, సమాధినుండి మనలను రక్షించాలని ఆయన భూలోకానికి వచ్చాడు. మనకొరకెన్నో శ్రమలనుభవించాడు. హెబ్రి 12:2 లో "తన ముందున్న ఆనందంకోసం సిలువను భరించి.

ఆయన కంగీకారంగా జీవించేందుకు ఆయన సహాయం కోరుతూ ఆయనను ప్రార్థనపూర్వకంగా వెంబడిస్తావా?......... .....

దేవుని సింహాసనం కుడివైపున కూర్చున్నాడు" అని తెలుపుతుంది. యేసు పరలోకానికి తిరిగి వెళ్లాడు. అక్కడ మహిమానందాలున్నాయి. మనలను ఆయనతో వుండడానికి



నిలుస్తున్నాడు. యోహాను 14:3 "నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచి నేనుండు స్థలములో మీరును వుండులాగున మరల వచ్చి మిమ్మును తీసికొనిపోదును." అని చెప్పుచున్నాడు. మిమ్మును మీరు వుపేక్షించుకోవడమంటే యేమిటి? ఇతరుల ప్రాముఖ్యతకోసం నీకు కొరతలేకుండా చేసికోవడం. నీవద్ద డబ్బులేకపోయినా నిన్ను యేసు యితరులకు ఆయన వర్తమానం, ఆయన సత్యం అందించుమని కోరవచ్చు. జబ్బుగావున్నవారి కోసం, పేదవారికోసం ఉపవాసముండి ప్రార్థించమని కోరవచ్చు. ఆకలిగొన్నవారికోసం, నీవు కొనుక్కోవలసింది మానివేయుమని కోరవచ్చు. లేదా ఏదో ఒక ప్రాంతంలో దేవుని వాక్యం బోధించి రమ్మని యడగవచ్చు. అనాథలైన పిల్లలను పోషించుమని లేదా యింటికితెచ్చి పెంచుమని యడగవచ్చు. ఇలాంటి ఎన్నో మార్గాలద్వారా పరోపకారార్థం మనలను మనం వుపేక్షించుకోగలము.

## లోకముకంటే నీ ఆత్మ చాల విలువైనది

లోకంలో ధనవంతుడివి కావాలని రేయింబవళ్లు కష్టించి, యేసును ప్రేమించక వెంబడించక, నీ రక్షకునిగా నమ్మకపోతే నీవు వాస్తవంగా బుద్ధిహీనుడవు. నీ ఆత్మను పోగొట్టుకొంటావు. నిత్యజీవమును పోగొట్టుకొంటే ఈలోకపు ధనం ఎంత బెట్టినదాన్ని సంపాదించి సాధ్యంకాదు.

మానవుడు తన ఆత్మకు బదులు ఏమివ్వగలడు? ఒకడు దేవుని సంతోష పెట్టుకోడాకి బదులు తన వారిని కుటుంబాన్ని సంతోషపెట్టసాగాడు. ఈ రకంగా పలుకుబడికోసం అలా చేయసాగాడు. ఈ లోకంలో దుష్టుల బహుమానాలేవి ఆత్మకు సాటిరావు. ప్రభువైన యేసుక్రీస్తునుండి మనలను వేరు చేసే యేవనీ మనం చేయరాదు.

ఈ వాక్యం నేర్చుకో:– "మనుష్య కుమారుడు పరిశుద్ధ దూతల సమూహముతో దేవుని సన్నిధితో దిగివచ్చును. ప్రతివాని క్రియల చొప్పున వారికి ప్రతిఫలమిచ్చును." మత్త 16:27.

# 15వ కథ-యేసు చిన్నబిడ్డలను ప్రేమించుట



10. ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నాతండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను.

11, 12. మీకేమి తోచును? మత్త 18:10_14

ఒక మనుష్యునికి నూరు గొఱ్ఱెలుండగ వాటిలో ఒకటి తప్పిపోయినయెడల తొంబదితొమ్మిదింటిని కొండల మీద విడిచివెళ్ళి తప్పిపోయిన దానిని వెదకడా!

13. వాడు దాని కనుగొనిన యెడల తొంబదితొమ్మిది గొఱ్ఱెలను గూర్చి సంతోషించు నంతకంటె దానిని గూర్చి యెక్కువగా సంతోషించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

14. ఆలాగుననే ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోక మందున్న మీ తండ్రి చిత్తముకాదు.

## ఈ కథ మనకేమి నేర్పిస్తుంది

1. చిన్నపిల్లలకు దూతలున్నారు. వారు దేవుని ముఖం చూస్తుంటారు. కాబట్టి పిల్లలయెడల మనం జాగ్రత్తగా వుండాలి. పిల్లలు మంచిచేయడానికి మనం తోడ్పడాలి.

2. దేవుని కుమారుడయిన యేసుక్రీస్తుకు మనుష్యకుమారుడని మరో పేరుంది. కన్యక మేరీ గర్భాన పుట్టినందుకు మనుష్య కుమారుడని, ఆయన తండ్రి దేవుడు కాబట్టి దేవుని కుమారుడని పేర్లు.

3. నశించిన దాన్ని వెదకడాని కాయన వచ్చాడు.

4. తప్పిపోయిన గొఱ్ఱెను వెదకడానికి వెళ్ళిన వానిలా క్రీస్తు మనలను వెదకడానికి వచ్చాడు.

5. గొఱ్ఱె దొరికిన వాడానందించినట్లే మనం దొరికినప్పుడు యేసుక్రీస్తు ఆనందిస్తాడు.

6. ఆయనయందు విశ్వాసముంచే వ్యక్తి దొరికినప్పుడు యేసు చాల సంతోషిస్తాడు. ఎవ్వరూ తప్పిపోడం అయనకు యిష్టంలేదు. అందరూ రక్షింపబడాలని ఆయన కోరిక.

7. చిన్న బిడ్డలను క్రీస్తుచెంతకు నడిపించడం, బోధించడం ఎంత ప్రాముఖ్యమో దీనినిబట్టి గ్రహించగలం.

---

## చిన్నబిడ్డలను ఆయన యొద్దకు రమ్మని యేసు కోరుచున్నాడు.



మార్కు 10:13-16

తమ చిన్నబిడ్డలను ముట్టవలె నని కొందరాయనయొద్దకు వారిని తీసికొని వచ్చిరి; అయితే శిష్యులు (వారిని తీసికొని వచ్చిన) వారిని గద్దించిరి. యేసు అది చూచి కోప పడి - చిన్న బిడ్డలను నాయొద్దకు రానియ్యుడి. వారి నాటంకపరచ వద్దు; దేవుని రాజ్యము ఈలాటి వారిదే. చిన్న బిడ్డవలె దేవుని రాజ్యము నంగీకరించనివాడు అందులో నెంతమాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని చెప్పి ఆబిడ్డలను ఎత్తి కౌగిలించు కొని, వారిమీద చేతులుంచి ఆశీర్వదించెను.

## గుర్తుంచుకోవలసిన విషయం



ఉపకారికి అపకారం దుర్మార్గం. ఉపకారికి ఉపకారం అది సర్వసామా న్యం. అపకారికి ఉపకారం క్రీస్తువలె వుండడంవంటిది. యేసు తన శత్రు వుల కొఱకు, దాధించే వారి నిమిత్తం ఎప్పుడూ ప్రార్థించే వాడు. లూకా 23:34 "తండ్రీ వీరేంజేస్తున్నారో వీరెరుగరు కావున వీరిని క్షమించు."

# 16వ కథ-మనం యితరులను క్షమించాలి

21. ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి - ప్రభువా, నా

సహోదరుడు నా యెడల తప్పిదము చేసినయెడల నే నెన్నిమారులు అతని క్షమింపవలెను ? ఏడుమారులమట్టుకా ? అని అడిగెను.

22. అందుకు యేసు అతనితో ఇట్లనెను. ఏడుమారులమట్టుకే కాదు. డెబ్బది ఏళ్ళ మారుల మట్టుకని నీతో చెప్పుచున్నాను.

23. కావున పరలోక రాజ్యము తన దాసులయొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది.

24. అతడు లెక్క చూచుకొన మొదలు పెట్టినప్పుడు అతనికి పది వేల తలాంతులు అచ్చియున్న యొకడు అతని యొద్దకు తేబడెను.



మత్త 18:21-35

25. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున వాని యజమానుడు వానిని వాని భార్యను. పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను,

26. కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి — నా యెడల ఓర్చుకొనుము. నీకు అంతయు చెల్లింతునని చెప్పగా.

27. ఆ దాసుని యజమానుడు కనికరపడి. వానిని విడిచిపెట్టి, వాని తప్పు క్షమించెను.

28. అయితే ఆ దాసుడు బయటకు వెళ్ళి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకనిని చూచి వాని గొంతుపట్టుకొని - నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను,

29. అందుకు వానితోటి దాసుడు సాగిలపడి - నా యెడల ఓర్చుకొనుము నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని.

30. వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను.

31. కాగా వానితోటి దాసులు జరిగినది చూచి - మిక్కిలి దుఃఖపడి, వచ్చి జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి.

32. అప్పుడు వాని యజమానుడు వానిని పిలిపించి - చెడ్డ దాసుడా నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని.

33. నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీతోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను.

34. అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించువరకు బాధపరచువారికి వాని నప్పగించెను.

35. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయ పూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను.

## ఈ కథ మన కేన్నో బోధిస్తుంది

1. "డెబ్బది యేడుసార్లు" అనేమాట నిత్యం మనం క్షమాగుణం కలిగివుండాలని బోధిస్తుంది.

2. సేవకుడు రాజుకు పదివేల తలాంతులు బాకీ వున్నాడు. ఒక తలాంతంటేనే చాల ధనం. పదివేల తలాంతులంటే ఎంతో పెద్దమొత్తం. సేవకుడది తీర్చడమంటే ఎంతో కష్టం.

3. రాజును కనికరించుమని కోరినప్పుడు ఆయన బాకీ మొత్తం క్షమించాడు.

4. ఈ సేవకుడు తనకు అల్ప బాకీ వున్నవానిపై దౌర్జన్యం చేసి ఎంతో మొత్తాన్ని క్షమించిన రాజు మేలును మరచాడు, నూరు దేనారాలేమంత

పెద్దమొత్తంకాదు. మొదటివాడు తనకచ్చియున్న వాడి మెడబట్టి బాకీ తీర్చమని బలవంతం చేయడం ఎంత అన్యాయము! దేవుడు మన పనులన్నీ గమనిస్తాడు, రాజు చూపించిన ప్రేమ, కనికరాలను సేవకుడు రెండోవాని యెడల అలా ప్రవర్తించకుండా చేయగలడు.

5. మొదటి సేవకుడు రెండోవాడు బాకీ తీర్చేవరకు చెరసాలలో వేయించాడేగాని వాడి మొర వినలేదు. చెరసాలలో లేనప్పుడు తీర్చలేని బాకి చెరలో ఎలా తీర్చగలడు.

6. ఈ పొరపాటుని గూర్చి రాజు తెలుసుకున్నాడు. క్షమించబడిన ఆ సేవకుడు చూపిన కృతజ్ఞత లేనివాడయ్యాడు. రాజుకు చాల కోపం వచ్చింది. సేవకుడు తన కచ్చివున్నవాడిని క్షమించి యుండవలసింది.

7. ఈ దుర్మార్గుడు క్షమించలేదు కాబట్టి, రాజు క్షమించిన మొత్తం చెల్లించేవరకు వాడిని చీకటికొట్లో వేయించి బాధించవలసి వచ్చింది.

8. మనం ఎదుటివారిని క్షమించకపోతే మనకు కూడా ఇలానే సంభవిస్తుంది అని యేసు తెలియజేస్తున్నాడు.

9. రోమా 3:23 లో "అందరూ పాపంజేసి దేవుడనుగ్రహించే కృపను పొందలేకపోతున్నారు." మనం దేవునిఎదుట అపవిత్రులం కాబట్టి. మన పాపాల నిమిత్తం ప్రాయశ్చిత్తం చేసికోలేము. కాని పాపరహితుడు, పరిశుద్ధుడు అయిన యేసు మనకొరకు వచ్చి సిలువపై మరణించి ఆ రుణం తీర్చాడు. మనల్ని స్వతంత్రులను జేసాడు. I యోహా 3:5 "మన పాపముల కాయన ప్రాయశ్చిత్తము చేసాడు ఆయనయందే పాపంలేదు."

10. దేవుడు క్రీస్తు నిమిత్తం మన పాపాలు క్షమించి వాటిని

పొరబ్రాటు లాడు కాబట్టి మనం, మన పొరుగువారి విషయంలో వారి తప్పులను క్షమించాలి. ఇతరులను క్షమించడంద్వార ఆయన మనలను క్షమించి స్వతంత్రులను చేయుచున్నందుకు కృతజ్ఞులమై యుండాలి.

# 17వ కథ-విచారగ్రస్తుడైన ధనికుడు

**16.** ఇదిగో ఒకడు ఆయనయొద్దకు వచ్చి బోధకుడా! నిత్యజీవము పొందుటకు

**17.** నేను ఏ మంచి కార్యము చేయవలెనని ఆయనను అడిగెను. అందుకాయన మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే. నీవు జీవములో ప్రవేశింప గోరినయెడల ఆజ్ఞలనుగైకొనుమని చెప్పను

**18.** అతడు ఏ ఆజ్ఞలని ఆయనను అడుగగా. యేసు_నరహత్య చేయవద్దు, వ్యభిచరింపవద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్ష్యము చేయవద్దు, వ్యభిచరింపవద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్ష్యము పలుకవద్దు, తలిదండ్రులను సన్మానింపుము.



**19.** నిన్నువలె నీపొరుగువారిని ప్రేమింపవలెను అనునవియే అని చెప్పెను.

**20.** అందుకు ఆ యౌవనుడు_ ఇవన్నియు అనసరించుచునే యున్నాను;

మత్త 19:16-26

**21.** ఇకను నాకు కొదువ ఏమని ఆయనను అడిగెను. అందుకు యేసు

నీవు పరిపూర్ణుడవగుటకు కోరినయెడల, పోయి నీ కలిగినదంతా అమ్మి బీదల కిమ్ము నీకు ధనము కలుగును,

22. నీవు వచ్చి నన్ను వెంబడించుమని అతనితో చెప్పెను ; అయితే ఆ యౌవనుడు మిగుల ఆస్తిగలవాడు గనుక ఆ మాటవిని వ్యసనపడుచు వెళ్లిపోయెను.

23. యేసు తన శిష్యులను చూచి - ధనవంతుడు పరలోకరాజ్యములో ప్రవేశించుట దుర్లభమని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను;

24. ఇదిగాక ధనవంతుడు పరలోకరాజ్యములో ప్రవేశించుటకంటె సూది బెజ్జములో ఒంటె దూరుట సులభమని మీతో చెప్పుచున్నాననెను.

25. శిష్యులు ఈ మాట విని మిక్కిలి ఆశ్చర్యపడి - అలాగైతే ఎవడు రక్షణ పొందగలడని అడుగగా?

26. యేసు వారిని చూచి - ఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను.

## చేయవలసినది

యౌవనస్థుడు పరిపూర్ణంగా వుండాలంటె తనకున్నదంతా అమ్మాలని యేసు అన్నాడా? ......................

ఈ యౌవనస్థుడు తన ధనాన్ని గొప్పవాళ్ల కివ్వాలనుకున్నాడా? ..................

"వచ్చి నన్ను వెంబడించు" మని యేసు యౌవనస్థునితో చెప్పాడా?..................

ఈ యౌవనస్థుడు యేసును వెంబడించాడా?................

ఈ యౌవనస్థుడు సంతోషంగా వెళ్లిపోయాడా? ...........

# 18 వ కథ-తనకు సంభవించబోవు వాటివి గూర్చి యేసు శిష్యులకు ముందే తెలియజేయుట



మత్త 20:17-19

17. యేసు యెరుషలేమునకు వెళ్లనైయున్నపుడు అయన పండ్రెండు మంది శిష్యులను ఏకాంతముగా తీసుకొనిపోయి మార్గమందు వారితో ఇట్ల

18. నెను ; ఇదిగో యెరుషలేమునకు వెళ్లుచున్నాము. అక్కడ మనుష్యకుమారుడు ప్రధాన యాజకులకును శాస్త్రులకును అప్పగింపబడును.

19. వారాయనకు మరణశిక్ష విధించి ; ఆయనను అపహసించుటకును కొరడాలతో కొట్టుటకును సిలువ వేయుటకును అన్యజనులకు ఆయనను అప్పగింతురు; మూడవ దినమున ఆయన మరల లేచును.

## క్రీస్తు మరణం ఒక ప్రమాదంకాదు

సిలువవేసి క్రీస్తును చంపడానికి దుర్మార్గులు తీసికపోడానికి ఎంతో కాలం ముందు యేసు తన శిష్యులతో తనకు సంభవించబోయే దేమిటో

తెలిపాడు. మనలను పాపాలనుండి రక్షించడానికి ఆయన చేసిన యేర్పాటులో సిలువ మరణంకూడ ఒక భాగం. యోహాను 3:14, 15 లో "మోషే సర్పము ఏలాగు ఎత్తెనో అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడును." అని వ్రాయబడియున్నది. మనకోసం క్రీస్తు మరణించినందుకు ప్రతి ఒక్కరు కృతజ్ఞులమై యుండాలి. మనదేశం, కులం, ఛాయ లెక్కకు రాకూడదు. ఆయన అందరికికోసం మృతిపొందాడు. II కొరింథి 5:15 చూడండి.

"ఎవరైనను" అనే పదం, విశ్వసించే ప్రతి ఒక్కడని తెలుపుతుంది. సిలువమీద యేసు నీ పాపాలకోసం చనిపోయాడని విశ్వసిస్తే నీకు నిత్యజీవం లభిస్తుంది.

> "దేవుడు లోకము నెంతో ప్రేమించాడు. కాబట్టి తన
> అద్వితీయ కుమారుని యిచ్చాడు." యోహాను 3:16

# 19వ కథ-క్రీస్తు తీసికొనిపోబడెను

మత్త 27:11_25

11. యేసు అధిపతియెదుట నిలిచెను; అప్పుడు అధిపతి యూదుల రాజువు నీవేనా? అని ఆయన నడుగగా యేసు అతని చూచి నీవన్నట్టే అనెను.

12. ప్రధాన యాజకులును పెద్దలును ఆయనమీద నేరము మోపి నప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమియు ఇయ్యలేదు.

13. కాబట్టి పిలాతు నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని అయనను అడిగెను.

14. అయితే ఆయన ఒక మాటకైనను అతనికి ఉత్తరమియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను.

15. జనులు కోరుకొనిన యొక ఖయిదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుక ।

16. ఆకాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖయిదీ చెరసాలలో ఉండెను.

17. కాబట్టి జనులు కూడి వచ్చినప్పుడు పిలాతు - నే నెవనిని విడుదల చేయవలెనని వారు కోరుచున్నారు?

18, 19. బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అని వారిని అడిగెను. ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి యుండెను ; అతడు న్యాయపీఠముమీద కూర్చుండి యున్నప్పుడు అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈప్రొద్దు ఆయననుగూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితిని అని అతని యొద్దకు వర్తమానము పంపెను ।

20. ప్రధాన యాజకులును పెద్దలును, బరబ్బను విడిపించుమని అడుగుటకును, యేసును సంహరించుటకును జనసమూహములను ప్రేరేపించిరి ।

21. అధిపతి ఈ యిద్దరిలో నే నెవనిని విడుదల చేయువలెనని వారు కోరుచున్నారని వారినడుగగా వారు - బరబ్బనే అనిరి ।

22. అందుకు పిలాతు - ఆలాగైతే క్రీస్తనబడిన యేసును ఏమి చేతునని వారినడుగగా - సిలువ వేయమని అందరును చెప్పిరి ।


23. అధిపతి ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెనని అడుగగా వారు - సిలువ వేయుమని మరి ఎక్కువగా కేకలువేసిరి ।

24. పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తనవలన ప్రయోజనమేమియులేదని గ్రహించి, నీళ్ళుతీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని. మీరే చూచుకొనుడని చెప్పెను ।

25. అందుకు ప్రజలందురు. వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండుగాకనిరి! అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించిరి.

# 20వ కథ-యేసుకు ముళ్లకిరీట మిచ్చుట

అప్పుడు అధిపతియొక్క సైనికులు యేసును అధికార మందిరము లోనికి తీసికొనిపోయి, ఆయన యొద్ద సైనికుల నందరిని సమకూర్చిరి.



మత్త 27:27-30


వారు ఆయన వస్త్రములు తీసివేసి, ఆయనకు ఎఱ్ఱని అంగీ తొడిగించి ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడిచేతిలోనుంచి, ఆయన యెదుట మోకాళ్లూని - యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి ఆయనమీద ఉమ్మివేసి, ఆరెల్లును తీసికొని దానితో ఆయనను తల మీద కొట్టిరి.

## క్రీస్తు నెలా చూచారు?

దుర్మార్గులు క్రీస్తును భయంకరంగా హింసించారు. ఈ లోకంలో క్రీస్తుకొఱకు శ్రమల నెదుర్కోవాలి. క్రూరులు దేవుని ప్రేమించరు. యేసుక్రీస్తును, మంచివారిని, వాళ్లు ప్రేమించరు. యోహాను 15:18-20 లో ఈ విషయాన్ని యేసు చెప్పాడు. "లోకము మిమ్మును ద్వేషించినయెడల

మీకంటె ముందుకే నన్ను ద్వేషించెనని యెరుగుదురు. మీరు లోకసంబంధులైన యెడల లోకము తనవారిని స్నేహించును. అయితే మీరు లోకసంబంధులుకారు. నేను మిమ్మును లోకమునుండి యేర్పరుచుకొంటిని. అందుచేత లోకము మిమ్మును ద్వేషించుచున్నది. లోకులు నన్ను హింసించినయెడల మిమ్మును కూడ హింసింతురు." యోహాను 16:33 యేసు ఒక రహస్యాన్ని మనకు తెలియజేస్తున్నాడు. "లోకములో మీకు శ్రమకలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి. నేను లోకమును జయించియున్నాను."

# 21వ కథ-యేసు చంపబడుట




మత్తయి 27:31-38, 50-54

ఆయనను అపహసించిన తరువాత ఆయనమీదనున్న ఆ అంగీని తీసివేసి ఆయన వస్త్రము లాయనకు తొడిగించి, సిలువ వేయుటకు ఆయనను తీసుకొనిపోయిరి.

వారు వెళ్లుచుండగా కురేనీయుడైన సీమోనను ఒకడు కనబడగా

ఆయన సిలువ మోయుటకు అతనిని బలవంతముచేసిరి. వారు కపాల స్థలమను అర్థమిచ్చు గొల్గొతా అనబడిన చోటికి వచ్చి, చేదుకలిపిన ద్రాక్ష రసమును ఆయనకు త్రాగనిచ్చిరి గాని ఆయన దానిని రుచి చూచి త్రాగ నొల్లక పోయెను. వారు ఆయనను సిలువవేసిన పిమ్మట చీట్లువేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి. అంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావలి యుండిరి. ఇతడు యూదుల రాజైన యేసు అని ఆయనమీద మోపబడిన నేరము వ్రాసి ఆయన తలకు పైగా ఉంచిరి. మరియు కుడివైపున ఒకరును ఎడమవైపున ఒకడును ఇద్దరు బందిపోటు దొంగలు ఆయనతోకూడ సిలువ వేయబడిరి.

50-54 యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను; భూమి వణకెను. బండలు బద్దలాయెను, సమాధులు తెరవబడెను. నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలో నుండి బయ టికి వచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకు లకు అగపడిరి. శతాధిపతియు అతనితోకూడ యేసునకు కావలియున్న వారును భూకంపమును జరిగిన కార్యము లన్నిటిని చూచి మిక్కిలి భయపడి నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి.

## అది ఎవరు?

యేసుకు కుడివైపున ఎడమ వైపున ఎవరిని సిలువ వేసిరి?

.....................................

శతాధిపతి, ప్రజలూ, యేసును గమనించి చూస్తూ వుండగా భూకంపం వచ్చినప్పుడు యేసు యెవరని వారు తలంచిరి?.................

.....................................

# 22వ కథ-యేసు సమాధి చేయబడెను పాతిపెట్టబడెను

యేసు శిష్యుడుగానున్న అరిమతయి యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి, పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తన కిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసుకొని శుభ్రమైన నారబట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి, సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్లిపోయెను. మగ్దలేనే మరియయు, వేరొక మరియయు, అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండి యుండిరి. మరునాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ప్రధాన యాజకులును, పరిసయ్యులును పిలాతు నొద్దకు కూడివచ్చి అయ్యా, ఆ వంచకుడు సజీవుడై యుండినప్పుడు మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపకమున్నది. కాబట్టి మూడవ దినమువరకు సమాధిని భద్రము చేయ నాజ్ఞాపించుము! వాని శిష్యులు వచ్చి వానిని ఎత్తుకొని పోయి ఆయన మృతులలోనుండి లేచెనని ప్రజలతో చెప్పుదురేమో; అప్పుడు మొదటి వంచనకంటె కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి. అందుకు పిలాతు - కావలివారున్నారు గదా మీరువెళ్లి మీ చేతనైనంతమట్టుకు సమాధిని భద్రము చేయ



మత్త 27:57-66

డని వారితో చెప్పెను. వారువెళ్లి కావలివారిని కూడ ఉంచుకొని రాతికి ముద్రవేసి సమాధిని భద్రముచేసిరి.

## క్రీస్తుయెడల యోసేపు ప్రేమ

యోసేపు ఒక ధనికుడు. ఆయన యేసును ప్రేమించి తన కొత్త సమాధిలో యేసును వుంచాలని తలంచాడు. యోసేపుకోసం చేయించుకున్న సమాధిలో తన ప్రియప్రభువును ఈ ప్రత్యేకస్థలంలో వుంచాలనుకున్నాడు. యేసుయెడల వున్న నిజమైన ప్రేమ స్వార్థరహితమైనది. ప్రేమ ఎప్పుడు పంచిపెడుతుంది. ప్రేమ సేవామార్గాన్ని వెదుకుతుంది. నీవు యేసుని ప్రేమిస్తున్నావా? ఆయన సేవకు మార్గం కనుగొన్నావా? ఆయనకు నీవేం జేస్తున్నావు?

## యేసు తన ప్రాణాలు పెట్టాడు.

నిన్ను నన్ను మన పాపాలనుండి రక్షించేందుకు యేసు స్వచ్ఛందంగా తన ప్రాణాలు పెట్టాడు. ఆయన మరణించి. తన పరిశుద్ధ రక్తం చిందించి పాప విమోచన చేసాడు. హెబ్రి 9:22 రక్తం చిందించకుండా పాపవిమోచన జరగదు. యేసు పాపరహితుడు కాబట్టి మన పాపాలకాయన బలికాగలిగాడు. యోహాను 1:29. "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" అని వ్రాయబడినది. మరెవ్వరూగాని. బంగారం, వెండి. అవులు, మరేజంతువులు మన పాపాలను పోగొట్టజాలవు. I పేతురు 1:18, 19 చూడుము.

యేసు స్వయముగా ప్రాణాలు పెట్టినట్లు మనకెలా తెలుస్తుంది? యోహాను 10:18 "నా అంతట నేనే దానిని పెట్టుచున్నాను." యేసు సర్వశక్తిమంతుడు. మత్తయి 28:18 చూడుము.

పిలాతుముందు నిలుచున్న యేసును సిలువేయడానికిగాని విడిపించ

డానికిగాని సిలాతుకు అధికారం వుందనుకున్నాడు. యోహాను 19:11 లో వున్న యేసుమాటలు గమనించు. "పైనుండి నీకు ఈయబడియుంటేనే తప్ప నీమీద నీకు ఏ అధికారమును లేదా."

క్రీస్తు తన ప్రాణాన్ని అన్ని జనాంగాలకోసం పెట్టాడు. కాని అన్ని జాతులలో, దేశాలలో కొందరు ఆయనయందు విశ్వసించి రక్షింపబడతారు. ప్రభువైన యేసును విశ్వసించువారిలో నీ వున్నావో లేదో, చూచుకో ప్రకటన 5:9 చదువు.

## యేసు విరోధులు ఆయనను సమాధిలో వుంచడానికి ప్రయత్నించుట

యేసు విరోధులైన ప్రధాన యాజకులు, పరిసయ్యులు, ఆయనను సమాధిలోపెట్టి బంధించడంద్వారా ఆయనదేహాన్ని ఎవరూ ఎత్తుకుపో కుండా చేయాలనుకున్నారు, ఇది ఆయన పునరుత్థానమును మరింత ఆశ్చ ర్యంగా జరిగించింది. ఎందుచేతనంటే ఆయన దేహాన్ని దొంగిలించడం సాధ్యంగాకుండా చేయబడింది కాబట్టి కావలివారిని కూడా నియమించారు. ఆ సూచకక్రియను 23వ కథలో చూస్తాము.

## గాయపడిన చేతులు

సిలువ ఉత్సవమెందుకుచేయాలి? అని ఒకరు నన్నడిగారు. అలా చేయడం అస్వాభావికంగాను, భయంకరంగాను వున్నదని ఆతని వుద్దేశం "మనిషిపొందే చదువుల్లోకల్లా రోమా దేశవు సిలువ మరణం చాల భయంకరం.

భూమిమీద సిలువనుపెట్టి కాళ్ళకు చేతులకు మేకులుకొట్టి భూమిలో

దాని దిగవేసి, నేరస్తుడు చనిపోయేవరకు వ్రేలాడగట్టి వుంచేవారు. వర్షిధు రాత్రి భోజనంనాడు క్రైస్తవులు జరుపుకొనేది యిదే. ఇది చాల అసాధారణం. భయంకరం. ఎలావివరించి చెప్పగలనో తెలియడంలేదని అతనన్నాడు.

అప్పుడు నేనన్నాను. "స్నేహితుడా! అది దేనికి గుర్తో తెలుసుకోకుండా మాటాడుతున్నావు. దానిపై చనిపోయిన దానికున్న సంబంధం సరిగా చూడడంలేదు, నేనువిన్న ఒక సంగతి చెపుతానువిను.

ఒక అందమైన స్త్రీ వున్నది. కాని ఆమెచేతులు భయంకరంగా గాయపడ్డాయి. చాల సంవత్సరాలు తన కుమార్తె ఆ చేతులువంక ఏవగింపుగా చూస్తూ. ఎందుకల వికలంగా తయారయ్యాయో అని ఆశ్చర్యపోతూ వుండేది. ఒకరోజిలా అడిగిందా అమ్మాయి.

"అమ్మా! నీముఖం, నీకళ్లు, వెంట్రుకలు నాకెంతో యిష్టం. కాని చేతులు చాల అసహ్యంగావున్నాయి. చూడ బుద్ధికావడంలేదు. ఎందుకలా వున్నాయి?"

"నామాటలు విను కుమార్తే!" అని తల్లి చేతులు గూర్చి చెప్పడం మొదలు పెట్టింది. నేను నీకసలు చెప్పకూడదనుకున్నాను. కాని చెప్పవలసి వచ్చింది. ఇప్పటికి పది సంవత్సరాలయింది. అప్పుడు నీవు పసిబిడ్డవు. ఇప్పటికంటే ఎక్కువగా ప్రేమించానా రోజుల్లో నిన్ను, నీకుమూడునెలల వయసు, ఒక రద్దీ ఉదయం అది, నీకు పాలిచ్చి ఉయ్యాల్లో వుంచి వంట గదిలో పనుండివెళ్లాను. నీవు ఏడుస్తావేమోనని ఎప్పుడు చెవిబెట్టి ఆలకించేదానను. ఎంతోసేపక్కడ లేను కాని నేననుకున్నంత సేపటికంటే ఎక్కువ సేపే వుండాల్సి వచ్చింది.

వున్నట్టుండి ఒకకేక వినపడి బయటకు చూచాను, పక్కింటివారు మన యింటికి "నిప్పు" అని పరుగుతోవస్తున్నారు, నేను గదులు దాటు

కుంటూ నీ గదిలోకి రావాలంటే గదంతా మంటలమయమైంది. పక్కింటి వాళ్లు సహాయపడాలని వచ్చారు. నేను అయోమయంలో పడ్డాను. నోటమాట రాలేదు. అంతలో ఒక దుప్పటి కనిపించి, దాన్నిమీద కప్పుకున్నాను. నీవున్నగదిలోకి వచ్చి, ఊయాలలోవున్న నిన్నుతీసికొని గుండెలకు గట్టిగా హత్తుకొని బయటకు పరుగెత్తుకువచ్చాను. నా ముఖం, తల భుజాలు కాలలేదు. కాని చేతులుమాత్రం కాలి మాంసం వూడిపోయింది. నాచేతుల కథ యిది. అందుకే అవి అసహ్యంగా వున్నాయి." అని చెప్పింది.

ఈ అమ్మాయి సంగతేమిటిప్పుడు. అమె సామాన్యమైన భాలిక. ఆమెలో అసహజమైన దేమిలేదు. అమ్మాయి తన తల్లి గాయపడిన చేతులు లాక్కొని మృదువుగా ముద్దుపెట్టుకుంది. తల్లి ముఖంలోకి చూస్తూ: "అమ్మా, నీ ముఖం, కళ్లు, మెడ, జుట్టు నాకెంతో యిష్టం, అంతకంటే నీ చేతులు నాకు మహాయిష్టం" అన్నది. క్రీస్తు సిలువ మరణాన్ని తలంచాలి అది సిలువ మరణమైనాసరే.

## నిర్వర్తించవలసిన బాధ్యతలు.

1. పాపక్షమాపణనిమిత్తంమనపాపాలు ఒప్పుకోవాలి. (I యోహా 1:9)
2. రక్షించబడాలంటే యేసును విశ్వసించాలి. (అపొ. కా. 16:31)
3. పూర్ణఆత్మతో, మనస్సుతో, హృదయంతో దేవుని ప్రేమించాలి. (మత్త 22:37)
4. మనుష్యులయెదుట దేవుని కుమారుడైన క్రీస్తును ఒప్పుకోవాలి. (మత్త 10:32)
5. దేవుని కంగీకారంగా మనం జీవించాలి. (I థెస్సలో 4:17)

# 23వ కథ-మృతులలోనుండి యేసు లేచుట

విశ్రాంతి దినము గడచిపోయిన తరువాత ఆదివారమున, తెల్లవారు చుండగా మగ్దలేనే మరియయు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి.



మత్త 28:1-10

ఇదిగో ప్రభువు దూత పరలోక మునుండి దిగివచ్చి, రాయిపొర్లించి దానిమీద కూర్చుండెను; అప్పుడు మహాభూకంపము కలిగెను. ఆ దూత స్వరూపము మెరుపువలె నుండెను, అతని వస్త్రము హిమ మంత తెల్లగా ఉండెను. అతనికి భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారివలె నుండిరి. దూత ఆ స్త్రీలను చూచి - మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడలేడు; తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు. రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్ళి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి. ఇదిగో ఆయన గలిలయలోనికి మీకు ముందుగా వెళ్ళుచున్నాడు, అక్కడ మీరు ఆయనను చూతురు. ఇదిగో మీతో చెప్పితిననెను. వారు భయముతోను, మహా ఆనందముతోను సమాధియొద్దనుండి త్వరగా వెళ్ళి ఆయన శిష్యులకు ఆ వర్తమానము తెలుప పరుగెత్తుచుండగా యేసు వారి నెదుర్కొని - మీకు శుభమని చెప్పెను. వారు ఆయనయొద్దకు వచ్చి, ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా యేసు - భయపడకుడి, మీరు వెళ్ళి, నాసహో

దరులు గలిలయకు వెళ్ళవలెననియు వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను.

మనం జీవించగలుగుటకు యేసు చావును, సమాధిని పాతాళాన్ని జయించాడు, యోహాను 14:19 లో ఆయన యిలా అంటున్నాడు. "నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు." యోహాను 11:25, 26 లో "నేను పునరుత్థానమును జీవమునైయున్నాను. నాయందు విశ్వాసముంచువాడు చనిపోడు, చనిపోయినను తిరిగి లేచును."

## 24 వ కథ-యేసు చివరి మాటలు



మత్తయి 28:16-20

పదునొకండు మంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయలోని కొండకు వెళ్లిరి. వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరిగాని, కొందరు సందేహించిరి. అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను.

మన మిత్రుడొకడు మరణిస్తుంటే అతని చివరికోరికలు తీర్చడానికి ప్రయత్నిస్తాము. ఒక వ్యక్తి మరణించక పూర్వం చెప్పే చివరిమాటలు ఎక్కువ గుర్తుంటాయి. అవి చాల ముఖ్యంగా మనం భావిస్తాము. యేసు ఆరోహణానికి పూర్వం చెప్పిన కొన్ని చివరిమాటలు మార్కు 16:15 "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి."

యేసు చెప్పిన ఈ చివరిమాటలు పాటించడానికి ప్రయత్నిస్తున్నావా?

## మనమెందుకితరులకు చెప్పాలి ?

అపొ॥ కార్య 4:12 "మరి ఎవరివలనను రక్షణకలుగదు. ఈ నామము వలననే మనము రక్షణపొందవలెను గాని ఆకాశముక్రింద మనుష్యులలో ఈయబడిన మరి యేనామమున రక్షణపొందలేము." యేసుమాత్రమే మన నిత్యనిరీక్షణయని దీనినిబట్టి తెలియగలము.

యోహాను 14:6, "యేసు నేనేమార్గమును, సత్యమును, జీవమును. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకురాడు." దేవుని యొద్దకు యేసే ద్వారమని గ్రహించగలము.

యేసును నిజముగా వెంబడించువానికి పరీక్ష. యేసు యిలా అంటు న్నాడు, యోహాను 14:15 మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు. మొదటి ఆజ్ఞ గొప్ప ఆజ్ఞ మత్త 22:37 లో వున్నది. దేవుని యెడల మన బాధ్యత.

"నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను. రెండవ గొప్పఆజ్ఞ. మనతోటి వారియెడల మన బాధ్యతను గూర్చి చెప్పబడింది." మత్త 22:39 నిన్నువలె

నీ పొరుగువారిని ప్రేమింపవలెను." ఈ రెండు ఆజ్ఞలపైనే దేవుని ధర్మశాస్త్రం, ప్రవక్తలు ఆధారపడియున్నారు. (మత్త 22:40).

# 25 వ కథ-యేసు మరల తిరిగి వస్తున్నాడు

## ఆయన రాకకు గుర్తులేమి?

మత్తయి 24 వ అధ్యాయము చదివి క్రీస్తురాకకు గుర్తులు స్పష్టముగా గ్రహించుము. దిగువ కొన్ని చెప్పబడినవి.

1. మత్తయి 24:5, 23, 24, 25 అనేకులు నా పేరటవచ్చి నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోసపరచెదరు.
2. 7 వ వచనము:- జనముమీదికి జనమును రాజ్యముమీదికి రాజ్యమును లేచును.
3. 8 వ వచనము:- అక్కడక్కడ కరువులును భూకంపములు కల్గును.
4. 9 వ వచనము:- అప్పుడు జనులు మిమ్మును శ్రమల పాలుచేసి చంపెదరు.
5. 10 వ వచనము:- అనేకులు అభ్యంతరపడి యొకని నొకడు అప్పగించి యొకనినొకరు ద్వేషింతురు.
6. 11, 12 వచనములు - అనేకులైన అబద్ధ ప్రవక్తలువచ్చి పలువురిని మోసపరచెదరు. అక్రమము విస్తరించుటచేత అనేకులు ప్రేమ చల్లారును.
7. 37-39 వచనములు:- నోవహు దినములు ఏలాగుండెనో మనుష్య కుమారుని రాకడయును అలాగే ఉండును. జలప్రళయమునకు

ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్ళినదినమువరకు వారు తినుచు, త్రాగుచు, పెండ్లిచేసికొనుచు పెండ్లికిచ్చుచు నుండి, జలప్రళయము వచ్చి అందరిని కొట్టుకొని పోవువరకు ఎరుగకపోయిరి. ఆలాగుననే మనుష్యకుమారుని రాకడవుండును.

8. 29వ వచనము:- ఆ దినముల శ్రమ ముగిసినవెంటనే చీకటి సూర్యుని కమ్మును. చంద్రుడు కాంతిని ఇయ్యడు. ఆకాశము నుండి నక్షత్రములు రాలును, ఆకాశమునందు శక్తులు కదలింప బడును.

## ఆయన యెలా వస్తున్నాడు

1. మత్తయి 24 అ 27వ, వ:- మెరుపు తూర్పునపుట్టి పడమటివరకు ఏలాగు కనబడునో ఆలాగే మనుష్యకుమారుని రాకడయుండును.

2. మత్తయి 24 అ 30వ వ:- అప్పుడు మనుష్యకుమారుని సూచన ఆకాశ మందు కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావము తోను, మహామహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి భూమిమీదనున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టు కొందురు.

3. ప్రకటన Iవ అ 7వ, వ:- ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చు చున్నాడు. ప్రతి నేత్రము ఆయనను చూచును. ఆయనను పొడ చినవారు చూచెదరు. భూజనులందు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు.

4. Iవ థెస్సలోనికి 4వ అ 16-18వ:- ఆర్భాటముతోను, ప్రధాన దూత

శబ్ధముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోనుపాటు ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు కొనిపోబడుదుము. అచట మనము ప్రభువుతో కలిసి సదా కాలము ఉందుము కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకరినొకరు అదరించుకొనుడి.

5. అపోస్తుల కార్యములు 1వ అ. 11వ. వ:- గలిలయ మనుష్యులారా మీరు ఎందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు. మీయొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈయేసే ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆరీతిగానే తిరిగి వచ్చుచున్నాడు.

రెండవమెట్టు:- మారుమనసు పొంది పశ్చాత్తాపపడు, 1 యోహాను 1:9 — మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మ దగినవాడును నీతిమంతుడు గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

## దాని విషయమంతా యేసుతో చెప్పుము - ఆయన నీ మొఱ వింటాడు.

ప్రకటన 3:20 — "ఇదిగో నేను తలుపునొద్దనుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల అతని యొద్దకు వచ్చెదను."

## యేసురాకకు ఏలా సిద్ధపడాలి?

1వ యోహాను 1వ అ 7వ. వ:- అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడచినయెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.

## నీకు పరలోకం వెళ్లాలనివుందా?

కీర్తనలు 86:5 — ప్రభువా నీవు దయాళుడవు. క్షమించుటకు సిద్ధమనసు గలవాడవు. నీకు మొఱ్ఱపెట్టువారందరియెడల కృపాతిశయము గలవాడవు.

యోహాను 14:6— యేసు తోమాతో చెప్పిన మాటలు. నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను. నా ద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు.

మనం నిజంగా నమ్మి మారుమనసుపొందితే మనమాయన వారమనే నిశ్చయత వుంటుంది.

రోమా 8:16 — మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు.

## యేసుక్రీస్తుని నీ రక్షకుడుగా నమ్మియున్నావా?

## దేవుని వాక్యము నెరవేర్చుట

1. మనం మన పాపాలొప్పుకున్నాం.

2. యేసుక్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించాలి.

3. మనం ఆయన వాక్యం నెరవేర్చాలి.


మనం వెలుగులో నడుస్తూ అనుదినం యేసును వెంబడించాలి. I యోహాను 1:7 చదువు.

అనుదినం క్రీస్తుకొరకు జీవితం కొనసాగించు.

యోహాను **8:31** "మీరు నా వాక్యమునందు నిలిచిన వారయితే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు."

## క్రీస్తును నీ రక్షకునిగా గ్రహించావా?

అలాగయితే ఈ హృదయంలో నీ పేరు వ్రాయి.



యేసును గూర్చి యితరులకు చెప్పి ఆయన నీకు చేసిన దేమిటో తెలుపు.

దేవుడు - పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగునుగాకనియు, అవి సూచనలను కాలమును దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు, భూమిమీద వెలుగిచ్చుటకు అవి ఆకాశమందు జ్యోతులై యుండుగాకనియు పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్నజ్యోతిని నక్షత్రములను చేసెను. భూమిమీద వెలుగిచ్చుటకును పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటినుంచెను. అది మంచిదని దేవుడు చూచెను. అస్తమయమును ఉదయమును కలుగగా నాలుగవ దినమాయెను.

దేవుడు జీవము కలిగి చలించు వాటిని జలములు సమృద్ధిగా పుట్టించునుగాకనియు, పక్షులుభూమిపైని ఆకాశ విశాలములో ఎగురునుగాకనియు పలికెను. దేవుడు జలములలో వాటివాటి జాతిప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహామత్స్యములను, జీవము కలిగి చలించు వాటినన్నిటిని, దానిదాని జాతిప్రకారము రెక్కలుగల ప్రతీ పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు మీరు ఫలించి అభివృద్ధిపొంది సముద్ర జలములలో నిండియుండుడనియు పక్షులు భూమిమీద విస్తరించునుగాకనియు, వాటిని ఆశీర్వదించెను. అస్తమయమును ఉదయమును కలుగగా అయిదవ దినమాయెను.

దేవుడు – వాటివాటి జాతి ప్రకారము జీవముగలవాటిని, అనగా వాటివాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ యా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆ యా జాతుల ప్రకారము పశువులను, ఆ యా జాతుల ప్రకారము నేలనుప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను.



ఆదికాండం 1:26-31

దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేసలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాక! అని పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా — మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి. సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. దేవుడు — ఇదిగో భూమిమీదనున్న విత్తనము లిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు ఫలముగల ప్రతి వృక్షమును



మీకిచ్చియున్నాను. అవి మీ కాహారమగును. భూమిమీదనుండు జంతువులన్నిటికిని ఆకాశ పక్షులన్నిటికిని భూమిమీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాల మంచిదిగ నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను.

తక్కిన జీవజలంతంటే మనిషి ప్రత్యేకమైనవాడు. మనం అడవి మృగాలవంటి వాళ్లంకాము. 1 కొరింథీ 15:39లో యిలా వున్నది "మనుష్య మాంసమువేరు, మృగమాంసమువేరు, పక్షిమాంసమువేరు, చేపమాంసము వేరు." మనుష్యమాంసము మాత్రమేగాక, మనుష్యునే తక్కినవానికంటే ప్రత్యేకముగా సృష్టించాడు. ఒకసారి పుడితే మనం ఎక్కడో ఒకచోట వుంటాము. యేసుని స్వరక్షకునిగా నమ్మేవాళ్లు నిత్యజీవాన్ని పొందుతారు. అలా నమ్మనివారు నిత్యనరకంలోకి పోతారు. యోహా 5:28, 29లో "దీనికి ఆశ్చర్యపడకుడి. ఒక కాలము వచ్చుచున్నది...... మేలుజేసినవారు జీవపునరుత్థానమునకు కీడుజేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు."

మనమంతా దేవుని న్యాయపీఠము ఎదుట నిలువ వలసిందే హెబ్రి 9:27 లో "మనుష్యుడు ఒక్కసారి మరణించాలని నియమింపబడి వుంది. ఆతరువాత తీర్పు." రోమా 14:10_12లో "మనమందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము...... ప్రతివాడును తన్ను గూర్చి లెక్క యొప్పగింపవలెను."

పై వాక్యాలనుబట్టి మనం జంతువులకంటె ప్రత్యేకమైనవారం అని తెలుస్తుంది. జంతువులు మరణించి మంటిపాలవుతాయి కాని ప్రసంగి 3:21లో జంతువుల ఆత్మకు మనుష్యుల ఆత్మకు ప్రత్యేకత తెలుపబడుతుంది. "నరుల ఆత్మపరమున కెక్కిపోవునో లేదో, మృగముల ప్రాణము భూమికి దిగిపోవునో లేదో యెవరికి తెలియును."

కాబట్టి నరుని ఆత్మ దేవుని యొద్దకు తిరిగి పోవడం గమనిస్తున్నాము. ప్రసంగి 12:7 "మన్నయినది మునుపటివలెనే మరల భూమికి చేరును. ఆత్మ దాని దయచేసిన దేవునియొద్దకు పోవును."

## మనిషికి రక్షకుడవసరం

రోమా 3:23 — "అందరూ పాపముచేసి దేవుడనుగ్రహించే కృపా వరాన్ని పొందలేకపోతున్నారు."

రోమా 5:12 — "ఒక మనుష్యునిద్వారా పాపమును పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో."

యోహాను 3:5 — "నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించి తేనే తప్ప దేవుని రాజ్యములో ప్రవేశించలేరు."

## దేవుడు రక్షకుని అనుగ్రహిస్తాడు

రోమా 5:6, 11— "ఏలయనగా మనమింకను బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను...... ఆయన ద్వారానే ఇప్పుడు సమాధానస్థితి పొందియున్నాము."

యోహాను 3:16, 17— "దేవుడు లోకము నెంతో ప్రేమించెను. ......... లోకము తన కుమారునిద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకమునకు పంపలేదు."

## మనం రక్షించబడాలంటే క్రీస్తును విశ్వసించాలి

యోహాను 3:18 — "ఆయనయందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు........."

అపొ॥ కార్య॥ 16:31 — "ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వసించుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షింపబడుదురు."

యోహాను 5:24 — "నామాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచిన వానికి నిత్యజీవము గలదు........."

# క్రీస్తు మరల వచ్చుచున్నాడు



## సిద్ధముగా ఉండుడి

మత్తయి 24:44 — "మీరనుకొనని గడియలో మనుష్య
కుమారుడు వచ్చును గనుకయే
మీరును సిద్ధముగా ఉండుడి."

Read booklets online or by App
www.wmp-readonline.org